ఈనాడు ఆదిలాబాద్

ఆదివారం నవంబరు 1, 2026

గోనె సంచులు.. అవినీతి చిల్లులు

● మార్క్‌ఫెడ్ మాయాజాలం

ఈటీవీ-ఆదిలాబాద్:

ఆదిలాబాద్ జిల్లాలో మొక్కజొన్నలు, జొన్నల కోసం మార్క్‌ఫెడ్ సంస్థ పంపిణీ చేయాల్సిన గోనె సంచుల కొనుగోళ్లలో అవినీతి చోటుచేసుకుంది. రైతులకు సంచులు సరఫరా చేయకుండానే చేసినట్లు చూపించి గుత్తేదారుతో కలిసి కొంతమంది అధికారులు అక్రమాలకు తెరలేపినట్లు తెలుస్తోంది. జిల్లాలో గత యాసంగిలో 1.10 లక్షల ఎకరాల్లో జొన్న, మొక్క జొన్న 61 వేల ఎకరాల్లో సాగైంది. జొన్నలు సగటున ఎకరాకు 15 క్వింటాళ్ల చొప్పున 16.50 లక్షల క్వింటాళ్లు, మొక్క జొన్న ఎకరాకు 25 క్వింటాళ్ల చొప్పున 15.25లక్షల దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ప్రభుత్వం జొన్నలు ఎకరాకు 10 క్వింటాళ్ల కొనుగోలు చేసేలా అనుమతించింది. వాటి కోసం 10 లక్షల గోనె సంచులు, మొక్క జొన్నల కోసం మరో 5 లక్షలు పరిగణనలోకి తీసుకొని మొత్తం 15 లక్షల సంచులు అవసరమవుతాయని మార్క్‌ఫెడ్ సంస్థ గుర్తించింది.


సంచుల పంపిణీ కోసం హైదరాబాద్ స్థాయిలో గతేడాది అక్టోబర్ టెండర్లు నిర్వహించింది. ఒక్కో సంచి ధర రూ. 23.23 చొప్పున సంచులు సరఫరా చేసేలా ముందుకొచ్చిన వరంగల్ జిల్లాకు చెందిన ఓ గుత్తేదారు సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది.

కిందటి ఏప్రిల్- మేలో మొక్కజొన్న, జొన్నల కొనుగోళ్ల సందర్భంగా సంచులు సరఫరా చేయటంలో గుత్తేదారు సంస్థ చేతులెత్తేసింది. రైతుల అవసరాలకు అనుగుణంగా 15 లక్షల సంచుల సరఫరా చేయాల్సి ఉండగా 4.50 లక్షలను మాత్రమే సరఫరా చేసినట్లు వెల్లడైంది. మిగిలిన వాటిని సరఫరా చేయలేదు. ఫలితంగా మే నెలలో కొనుగోలు చేసిన జొన్నలు, మొక్క జొన్నలను గోదాంలకు సరఫరా చేయటంలో ప్రతిష్టంభనకు దారి తీసింది. మార్కెట్ యార్డుల్లో రైతులు రోజుల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది. దీంతో స్పందించిన ఉన్నతాధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు ఆదేశించింది. అత్యవసర నిర్ణయం మేరకు మార్క్‌ఫెడ్ అధికారులు వరంగల్ సంస్థతో కాకుండా అప్పట్లో ప్రైవేటు వ్యక్తులతో గోనె సంచులను సరఫరా చేయించింది. ఒక్కో సంచికి రూ. 30 చొప్పున చెల్లించి కొనుగోలు చేసిన డబ్బులను రైతులకు ఇస్తామని మార్క్‌ఫెడ్ సంస్థ భరోసా ఇచ్చింది. ఫలితంగా అప్పట్లో సమస్య ఓ కొలిక్కి వచ్చింది.

ఆరునెలలు అవుతున్నప్పటికీ ఒక్క రైతుకు కూడా గోనె సంచుల డబ్బులు అందలేదు. మార్క్‌ఫెడ్ యంత్రాంగం గుత్తేదారు సంస్థ ప్రతినిధులతో కలిసి 15లక్షల సంచులు సరఫరా చేసినట్లు నివేదికలు తయారు చేయించే ప్రయత్నం చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది.

ప్రకటనల్లో పొదుపు.. ఇక్కడేమో ఆదమరుపు

జిల్లాకేంద్రంలో పగటి వెలుగులకు అడ్డుకట్ట పడటం లేదు. రాత్రిపూట వెలగాల్సిన వీధి దీపాలు పగలే వెలుగుతున్నాయి. ఒకవైపు ఎల్‌నినో ప్రభావంతో విద్యుత్తు కొరత ఉంటుందని, పొదుపు పాటించాలని అధికారులు చెబుతున్నా పట్టణంలో అమలు కావడం లేదు. దుర్గానగర్‌లో పగటి పూట వీధి, హైమాస్ట్ దీపాలు వెలుగుతూ అటు విద్యుత్తు వృథా అవుతోంది. బల్దియాకు బిల్లుల రూపంలో రూ.లక్షలు దుబారా అవుతున్నాయి. - ఈనాడు, ఆదిలాబాద్



దుర్గానగర్‌లో పగలే వెలుగుతున్న హైమాస్ట్, వీధి దీపాలు

శిశువులకు ఏదీ రక్షణ

● సరిపోని పడకలతో రెఫర్ చేస్తున్న వైద్యులు

క్రాంతినగర్‌కు చెందిన గర్భిణి సనాబేగంకు స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో ప్రసవమైంది. శ్వాస సమస్యతో జన్మించిన మగ శిశువుకు ప్రైవేటులో చికిత్స అందించటం నిరుపేద అయిన ఆ కుటుంబానికి ఇబ్బందిగా మారింది. దీంతో రిమ్స్‌లోని ఎంఎన్‌సీయూకు శుక్రవారం అర్ధరాత్రి తరలించారు. అందులో ఆక్సిజన్ అనుసంధాన పడకలు లేవని సిబ్బంది హైదరాబాద్‌కు రెఫర్ చేశారు. హైదరాబాద్‌కు తీసుకెళ్లే స్తోమత లేకపోవటంతో విధి లేని పరిస్థితుల్లో ఆ చిన్నారిని ప్రైవేటు ఆసుపత్రికి తరలించాల్సి వచ్చింది.

ఆదిలాబాద్ వైద్య విభాగం, న్యూస్‌టుడే: ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలోని క్రిటికల్ కేర్ భవనంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఎంఎన్‌సీయూ(మదర్ న్యూబార్న్ కేర్ యూనిట్)లో ఆశించిన మేర వసతులు లేకపోవటం నవజాత శిశువులకు ప్రాణాంతకంగా మారింది. ఆ విభాగంలో 17 పడకలు, 16 వార్మర్లు, ఆయిదు వెంటిలేటర్లు, మరో ఆయిదు సీపాప్‌లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. శుక్రవారం రాత్రి ఆ విభాగంలో ఉన్న పడకలు, వార్మర్లు ఖాళీ లేకపోవటంతో వివిధ సమస్యలతో జన్మించిన నవజాత శిశువులను ఇద్దరిని వైద్యులు హైదరాబాద్‌కు రెఫర్ చేశారు. వివిధ కారణాలతో గత నెలలో ఆరుగురు నవజాత శిశువులను రెఫర్ చేశారు. నిరుపేదలైన ఆ కుటుంబాలు వారి పిల్లలను కాపాడుకోవటం ఎలానో అని తీవ్ర మనోవేదనకు గురయ్యారు.



నవజాత శిశువులకు చికిత్సలు అందిస్తున్న వైద్యులు, సిబ్బంది

రిమ్స్‌కు కొత్తగా 10 వార్మర్లు వచ్చాయి. వాటిని ఇన్‌స్టాల్ చేయటంలో జాప్యమవుతోంది. సీ-పాప్‌లు 9 ఉండగా వీటిలో రెండు పని చేయటం లేదు. ప్రైవేటు ఆసుపత్రుల్లో కాన్పుల సమయంలో వివిధ రుగ్మతలతో జన్మించి శిశువులతో పాటు నిర్మల్, ఆసిఫాబాద్, ఉట్నూరు, మహారాష్ట్రలోని కిన్వట్ ప్రాంతాల నుంచి సైతం నవజాత శిశువులు రెఫర్ చేస్తారు. రిమ్స్ ఎంఎన్‌సీయూలో ప్రస్తుతం ఉన్న వసతులు, పరికరాలు సరిపోక ఇబ్బందులు తప్పటం లేదు. విధి లేని పరిస్థితుల్లో వైద్యులు హైదరాబాద్, నిజామాబాద్ తదితర ప్రాంతాలకు రెఫర్ చేస్తున్నారు.



నిర్వహణ కరవై.. లైనింగ్ ధ్వంసమై

తాంసి మండలంలోని మత్తడివాగు ప్రాజెక్టు ఎడమ కాలువ నిర్వహణ లోపంతో లైనింగ్ చాలా చోట్ల ధ్వంసమైంది. కాలువలో పూడిక, పిచ్చి మొక్కలు, కట్టపై చెట్లు పెరిగి అధ్వానంగా తయారైంది. దీని ద్వారా తాంసి, భీంపూర్, ఆదిలాబాద్ గ్రామీణం మండలాల్లోని 8,500 ఎకరాలకు సాగునీరు అందుతోంది. ప్రస్తుతం చివరి ఆయకట్టు జందాపూర్, గోట్కురి, చాంద, పొచ్చర గ్రామాల పంటలకు సరిగా సాగునీరందడం లేదు. పిల్ల కాలువలకు నీటిని మళ్లించే షట్టర్లు తుప్పు పట్టి వృథా అవుతోంది. - న్యూస్‌టుడే, తాంసి

పటేల్‌కు నివాళి అర్పించి.. ప్రతిజ్ఞ చేయించి

కలెక్టరేట్, న్యూస్‌టుడే: దివంగత మాజీ ఉపప్రధాని సర్దార్ వల్లభ్‌బాయ్ పటేల్ జయంతిని కలెక్టరేట్‌లో శనివారం అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కలెక్టర్ రాజర్షిషా అధికారులతో కలిసి నివాళులు అర్పించారు. దేశ ఐక్యత, జాతీయ సమగ్రతకు ప్రతీకగా నిలిచారని గుర్తుచేశారు. అనంతరం అందరితో జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డీఆర్వో ప్రవంతి, ఏఓ వర్మ, ఆయాశాఖల అధికారులు మనోహర్, సునీత, సోనియా, కలీం, రామారావు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఆర్ట్స్ డిగ్రీ కళాశాలలో, తపస్ ఆధ్వర్యంలోనూ జయంతి వేడుకలు నిర్వహించారు.



2న ఎస్‌జీఎఫ్ జిల్లా, జోనల్ స్థాయి ఎంపిక పోటీలు

ఆదిలాబాద్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని క్రీడా ప్రాంగణంలో ఈనెల 2న ఎస్‌జీఎఫ్ జిల్లాస్థాయి అండర్-14, 17 విభాగం బాలికల జిల్లాస్థాయి ఖోఖో, అండర్-14, 17 విభాగం బాలుర జిల్లాస్థాయి వాలీబాల్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు డీఈఓ మాధవి, జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య కార్యనిర్వాహక కార్యదర్శి ఆడే రామేశ్వర్ పేర్కొన్నారు. ఇదే తేదీన క్రీడా ప్రాంగణంలోని మేజర్ ధ్యాన్‌చంద్ హాకీ మైదానంలో అండర్-14 విభాగం బాలుర హాకీ జోనల్ మీట్(ఉమ్మడి జిల్లా) ఉంటుందన్నారు.

నేడు భారాస రైతు గర్జన సభ

ఆదిలాబాద్ పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం భారాస జెండాలతో గులాబీమయమైంది. ఆదిలాబాద్ పట్టణంలో రైతుగర్జన బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. భారాస ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించే ఈ సభకు పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హాజరుకానుండడంతో భారీ జనసమీకరణ చేపడుతున్నారు. అయిదారురోజుల నుంచి నేతలు దీనికోసం కష్టపడుతున్నారు. మాజీ మంత్రి జోగు రామన్న, మాజీ ఎంపీ బాల్క సుమన్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, భార్గవ్‌దేశ్‌పాండే తదితర నేతలు ప్రణాళిక చేస్తున్నారు. రైతులు పెద్ద ఎత్తున సభకు హాజరయ్యేలా కిందిస్థాయి నేతలకు బాధ్యతలు అప్పగించారు.

అన్నదాతకు ఆసరాగా..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక హెచ్చరిక జారీ చేసేలా అన్నదాతకు ఆసరాగా ఉండేలా రైతు గర్జన సభ నిర్వహిస్తున్నట్లు భారాసకు చెందిన మాజీ ఎంపీ బాల్క సుమన్, మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. స్థానిక డైట్ మైదానంలో ఆదివారం సాయంత్రం 5 గంటలకు నిర్వహించే సభ ఏర్పాట్లను శనివారం పరిశీలించారు. సభకు హాజరయ్యేందుకు గ్రామాలు, పట్టణాల్లో రైతుల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభించిందని వివరించారు. ప్రజలంతా కేసీఆర్ రావాలని కోరుకుంటున్నారన్నారు. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హాజరయ్యే ఈ సభకు దాదాపు 40 వేల మంది హాజరు కానున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో భార్గవ్‌దేశ్‌పాండే, జోగు మహేందర్, లింగారెడ్డి, కేమ శ్రీకాంత్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



రైతుగర్జన సభ ఏర్పాట్లు పరిశీలిస్తున్న మాజీ ఎంపీ బాల్క సుమన్, మాజీ మంత్రి జోగు రామన్న

కేటీఆర్ పర్యటన ఇలా

* ఉదయం 9.30 గంటలకు హైదరాబాద్ నుంచి కేటీఆర్ బయలుదేరుతారు.
* మధ్యాహ్నం 1 గంటకు ఆర్మూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి నివాసంలో భోజనం.
* 3 గంటలకు నేరడిగొండకు చేరుకుంటారు. అక్కడ బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ పార్టీ కార్యకర్తలతో స్వాగతం పలుకుతారు.
* సాయంత్రం 4 గంటలకు తలమడుగు మండల కేంద్రంలో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను పరామర్శిస్తారు.
* 5 గంటలకు డైట్ మైదానంలో జరిగే రైతుగర్జన బహిరంగ సభలో పాల్గొంటారు.

ఎంఎన్‌సీయూలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం

ఆదిలాబాద్ వైద్య విభాగం: రిమ్స్ ఆసుపత్రిలోని ఎంఎన్‌సీయూలో శనివారం రాత్రి విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడింది. జనరేటర్ సాంకేతిక కారణాలతో వెంటనే ఆన్ కాకపోవటంతో వార్డులో చీకట్లు అలముకొని కొంత సేపు ఆందోళన పరిస్థితులు నెలకొన్నాయి. రిమ్స్ సంచాలకుడు రాథోడ్ జైసింగ్, ఆర్ఎంఓ విజయ సారథి వెంటనే విద్యుత్తు అధికారులకు సమాచారం అందించి వారి సాయంతో సరఫరాను పునరుద్ధరించారు.

VIJETHA DEGREE & PG COLLEGE, ARMOOR
MANAGEMENT SEATS AVAILABLE
Course: M.Sc-Nutrition, Zoology, Maths, MA - Telugu, English
Last date: 5-11-2026
9490512234
7989298981
90595 57558

ఎంట్రెన్స్ లేకున్నా B.Ed.
Management Seats Available
Shree Vashista College of Education
Alugunoor, Karimnagar
7794875750, 8247324772

ఎంట్రెన్స్ లేకున్నా B.Ed.
మేనేజ్‌మెంట్ సీట్స్ వాయిదాల్లో ఫీజు!
LAST CHANCE
JN కాలేజి
వేములవాడ
92469 32088

NARENDRA DEGREE & P.G. COLLEGE
ARMOOR, Dist. Nizamabad
(Affiliated to Telangana University)
Few Management Seats are Available
Courses: M.Sc. Maths, Nutrition Physics, Chemistry, Botany, Zoology, Computer Science. M.A. - English, Telugu, Political Science. M.Com.
Cell: 9121744331, 9441857137 7842416151, 9505689858

లెక్కలు సరిచూస్తున్నారు

● మండల సమాఖ్యల్లో త్రైమాసిక ఆడిట్

కీలక మండల సమాఖ్యలపై గురి

న్యూస్‌టుడే, తలమడుగు

మహిళా సంఘాల సభ్యుల మధ్య లెక్కల్లో తేడాలకు తావు లేకుండా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా మండల సంఘాల వారీగా త్రైమాసిక ఆడిట్ నిర్వహిస్తుంది. గతంలో ఏడాదిలో ఒక్కసారి చేస్తుండగా.. డబ్బుల విషయంలో పారదర్శకత పెంపే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నూతన విధానాన్ని తీసుకొచ్చింది.

జిల్లాలోని 20 మండలాల్లో 550 వీవోలు ఉన్నాయి. 1,28,470 మంది సభ్యులు ఉన్నారు. ఇందులో మహిళా సంఘాల అభ్యున్నతిలో కీలకంగా ఉండే మండల సమాఖ్యల ఆడిట్ ప్రక్రియకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రాధాన్యమిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికానికి సంబంధించిన ఆదాయ, వ్యయాలను సొంత జిల్లాకు చెందిన సీబీవో(కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్) ఆడిట్ అధికారులు లెక్కిస్తున్నారు. సభ్యులు తీసుకున్న రుణాలకు నెలవారిగా కిస్తీలు చెల్లిస్తున్నారా? లేదా? యూనిట్ ఉందా? లేదా? బినామీల పేరుమీద తీసుకున్నారా? తదితర అంశాలపై పరిగణనలోకి తీసుకుంటున్నట్లు తెలిసింది. ప్రస్తుతం అంతా ఆన్‌లైన్ కావడంతో ప్రతి అంశం అంతర్జాలంలో పొందుపరుస్తుండటంతో ఆడిట్ అధికారులకు సులభమవుతోంది.



తలమడుగు మండల సమాఖ్యలో ఆడిట నిర్వహిస్తున్న అధికారులు

52 అంశాల పరిశీలన

సెర్ప్ నుంచి వచ్చే షెడ్యూల్ ప్రకారం సిబ్బంది వారికి కేటాయించిన మండలాలకు వెళ్లి ఆడిట్ తనిఖీలు చేస్తున్నారు. ఆన్‌లైన్, పుస్తకాలను పరిశీలిస్తూ.. 52 అంశాలను క్షుణ్నంగా పరిశీలిస్తున్నారు. మండల సమాఖ్య ద్వారా గ్రామైక్య సంఘాలకు ఇచ్చిన రుణాలు, వాయిదాల వసూళ్లు తదితర చెల్లింపుల వివరాలు సరిచూసి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. లెక్కల్లో తేడాలు ఉంటే కారణాలు తెలుసుకుంటున్నారు. రిమార్క్‌లో ఆయా మండలాల వివరాలను నమోదు చేస్తున్నారు.

లోపాలు సరిదిద్దుకునే అవకాశం

ఆడిట్ ద్వారా మండల సమాఖ్యలలో పారదర్శకత పెరుగుతోంది. పుస్తకాల నిర్వహణ, ఆదాయ, వ్యయాల నమోదు సక్రమంగా ఉన్నది.. లేనిది గుర్తించడం సులభమవుతోంది. ఆడిట్ తనిఖీ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో కొనసాగుతుంది. తనిఖీల్లో లోపాలు సరిదిద్దుకునే వెసులుబాటు సైతం ఉంటుంది.

- రవీందర్ రాఠోడ్, డీఆర్‌డీవో, ఆదిలాబాద్

పెన్‌గంగ కాలువకు మరమ్మతులు

బేల, న్యూస్‌టుడే: రైతుల పొలాలకు సాగునీరు అందించేందుకు నిర్మించిన పెన్‌గంగ కాలువకు గండి పడిన ఏడాది తర్వాత మరమ్మతులు ప్రారంభమయ్యాయి. గతేడాది ఆగస్టులో భారీ వర్షాలతో కాలువకు గండిపడింది. అక్టోబరు 5వ తేదీన చనాఖ-కోర్ట పంపుహౌస్ నుంచి నీటిని విడుదల చేశారు. కాలువ గుండా ప్రవహించిన సాగు నీరు గండి పడిన ప్రాంతం వద్ద వృథాగా వెళ్లి వాగు పాలైంది. దీనిపై అక్టోబరు 6వ తేదీన 'కాలువకు గండి.. ఏడాదిగా పట్టింపులేదండి' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు నిధులు మంజూరు చేసి మరమ్మతులు ప్రారంభించారు. పనులు చివరి దశకు చేరుకోవడంతో గండి ప్రాంతం నుంచి నీరు సరఫరా అవుతుంది. పోహూర్, కరోణి, సదల్‌పూర్, జూనోని, వరూర్, చప్రాల వరకు ఉన్న కాలువలో నీరు వచ్చి చేరుతోంది.

రాష్ట్రస్థాయి మాక్ పార్లమెంటులో జిల్లా విద్యార్థుల ప్రతిభ

కలెక్టరేట్, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లోని ఎస్‌సీఈఆర్టీ ఆధ్వర్యంలో అక్కడి గోదావరి ఆడిటోరియంలో జరిగిన రాష్ట్రస్థాయి మాక్ పార్లమెంటులో జిల్లా విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఇందులో గుడిహత్నూర్ మోడల్ స్కూల్ పదో తరగతి విద్యార్థి ముండే సాయినాథ్ ప్రతిపక్ష నేత పాత్రతో మెప్పించి ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డును అందుకుని సత్తా చాటాడు. అదేవిధంగా ఇచ్చోడ టీజీటీడబ్ల్యూయూఆర్‌జేసీ తొమ్మిదో తరగతి విద్యార్థి రాథోడ్ సిద్ధు కుమార్ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ బాధ్యతలు నిర్వహించి చర్చల్లో పాల్గొన్నాడు. గైడ్ టీచర్ మునేశ్వర్ విజయ్‌కుమార్ మార్గదర్శకత్వంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను డీఈవో మాదవి, ఏఎంఓ లక్ష్మణ్ తదితరులు అభినందించారు.



రాష్ట్రస్థాయి మాక్ పార్లమెంట్‌కు హాజరైన విద్యార్థులు సాయినాథ్, సిద్ధు, గైడ్ టీచర్ విజయ్‌కుమార్

ముందే సిద్ధమవుదాం.. ముప్పును తప్పిద్దాం

ఆదిలాబాద్ వ్యవసాయం, న్యూస్‌టుడే:

ఎల్‌నినో హెచ్చరిస్తోంది. జిల్లాలో కరవు పరిస్థితులు ఉన్నాయి. సాగు నీటితో పాటు తాగునీటికి సమస్య ఏర్పడే అవకాశం ఉంది. ఓ వైపు పొదుపుగా వాడుకోమని ప్రభుత్వం చెబుతోంది. మరో వైపు వర్షం, వృథా నీటిని ఇంకించే పనులు చేపట్టాలని చెబుతున్నా.. ప్రజలు, అధికారులు ఇంకుడు గుంతల నిర్మాణంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. గతేడాది జల సిరిలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిన ఆదిలాబాద్, నాలుగో స్థానంలో నిలిచిన మంచిర్యాల జిల్లాలు నేడు ఇంకుడు గుంతలు తవ్వించడంలో వెనకబడిపోయాయి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు ఇంకుడు గుంతల నిర్మాణాలపై దృష్టి సారించాల్సిన అవసరముంది.

జిల్లాల వారీగా ఇంకుడు గుంతల వివరాలు

జిల్లా	ఉన్నవి	మంజూరు	పూర్తి
ఆదిలాబాద్	32,912	17,913	00
కుమురంభీం	68,652	6,740	00
మంచిర్యాల	59,786	7,355	06
నిర్మల్	31,852	17,800	124

జిల్లాలో నెలకొన్న వాతావరణ పరిస్థితులతో భూగర్భజలమట్టం తగ్గిపోయింది. వర్షాభావం వల్ల గత నెలలో భూగర్భ జలం 4 మీటర్ల లోతుకు చేరుకున్నాయి. తొమ్మిది మండలాల్లో 10 మీటర్ల లోతులోకి వెళ్లాయి. వేసవిలో మరింత కిందికి పడిపోయే వీలుంది. ప్రస్తుతం ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవడం, వచ్చే వర్షాకాలం నాటికి కుంటలు, ఇంకుడు గుంతలు, చెక్‌డ్యాంలు, నిర్మించుకోవలసిన అవసరం ఉంది.

నాడు ఆదర్శం.. నేడు

కేంద్ర జలశక్తి శాఖ ప్రకటించిన 6వ జాతీయ జల అవార్డులలో జల్ సంచయ్ జన్ భాగీదారీ విభాగం కింద రాష్ట్రంలోనే ఆదిలాబాద్ జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. ప్రజల భాగస్వామ్యంతో 98 వేలకు పైగా జల సంరక్షణ పనులు పూర్తి చేసి ఈ ఘనతను సాధించింది. వర్షం నీటిని ఇంకించేందుకు ఇంకుడు గుంతలు, కుంటలు, చెక్‌డ్యాంలు, గుట్టల వద్ద కందకాలు, బోర్‌వెల్ రీచార్జి, రూఫ్ వాటర్ ఇంకుడు గుంతలు నిర్మించేందుకు అవకాశాలు ఉన్నాయి.

ఇంకుడు గుంత నిర్మాణానికి రూ. 6,650 ప్రభుత్వం ఇస్తోంది. వీబీ జీరాంజీ పథకం కింద పనులు చేపట్టేందుకు వీలుంది. మెటీరియల్‌కు రూ. 5,100 పోసూ కూలీ ఖర్చు రూ. 1000 ఉంటుంది. వీటితో పాటు బోర్‌వెల్ రీచార్జి పనులు చేసుకునేందుకు రూ. 34,150 చెల్లిస్తారు. నాలుగు అడుగుల పొడవు, వెడల్పు ఆరు అడుగుల లోతులో ఇంకుడు గుంత తవ్వాలి. అధికారుల సూచనల మేరకు గులకరాళ్లు, ఇసుక తదితర వాటిని నింపాల్సి ఉంటుంది. ఇంటిపైన, ఆవరణలో కురిసిన వర్షం, వృథా నీరు సైతం ఇంకుడు గుంతలోకి వెళ్లేలా ఏర్పాట్లు చేసుకోవాలి.

ప్రభుత్వ ఆదేశాల మేరకు తొలివిడతలో గ్రామానికి కనీసం 50 ఇంకుడు గుంతలు పూర్తి చేయాలని అధికారులు సిబ్బందికి లక్ష్యం కేటాయించారు.

టీచర్లకు 1167.. ఆయాలకు 919

● అంగన్‌వాడీల్లో ఖాళీలకు దరఖాస్తుల వెల్లువ

ఆదిలాబాద్ అర్బన్, న్యూస్‌టుడే:

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీలకు దరఖాస్తులు వెల్లువెత్తాయి. టీచర్ల 91 ఖాళీలుండగా 1167 దరఖాస్తులు వచ్చాయి. ఆయా పోస్టులు 173 ఉండగా 919 మంది దరఖాస్తులు చేసుకున్నారు. గత నెలలో ఐసీడీఎస్ ఆదిలాబాద్ అర్బన్ ప్రాజెక్టు, జైనథ్, బోథ్ ప్రాజెక్టుల వారీగా ఖాళీలకు ప్రకటన విడుదల చేశారు. గత 28వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని, సీడీపీఓ కార్యాలయాల్లో ఆ దరఖాస్తు ప్రతులను అందజేశారు. టీచర్లకు కనీస విద్యార్హత ఇంటర్ ఉత్తీర్ణత, ఆయాలకు ఇంటర్ లేకపోతే కనీసం పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలని స్పష్టం చేయడంతో అర్హత కలిగిన స్థానిక మహిళలు దరఖాస్తు చేసుకున్నారు. కొన్ని గ్రామాల్లో టీచర్ పోస్టులకు పోటీ తీవ్రంగా ఉండగా.. మరికొన్ని గ్రామాల్లో స్వల్పంగా ఉంది. బోథ్ ప్రాజెక్టు పరిధిలో రెండు రకాల పోస్టులకు ఎక్కువ దరఖాస్తులు రావడంతో పోటీ తీవ్రంగా ఉంది.

అర్హుల గుర్తింపునకు చర్యలు

వచ్చిన దరఖాస్తులను ఐసీడీఎస్ ప్రాజెక్టుల వారీగా సీడీపీఓ కార్యాలయాల్లో ధ్రువపత్రాలను పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారించనున్నారు. మార్గదర్శకాల ప్రకారం అర్హత లేని దరఖాస్తులను తిరస్కరించి, అర్హులతో కూడిన జాబితాను జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా ఉండే ఇంటర్వ్యూ కమిటీకి పంపుతారు. ఇంటర్‌లో వచ్చిన మార్కులకు 70 శాతం వెయిటేజీ ఉండగా వితంతువులకు 5 శాతం, దివ్యాంగులకు 5 శాతం, అనాథలకు 10 శాతం వెయిటేజీ ఉంటుంది. ఇంటర్వ్యూకు 10 శాతం మార్కులు కేటాయించారు. ఈ నెల 20వ తేదీలోపు దరఖాస్తుల పరిశీలన, విచారణ ప్రక్రియ పూర్తి చేయాలని డీడబ్ల్యూఓ మిల్కా సీడీపీఓలను ఆదేశించారు. అనంతరం అర్హులైన అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా ఉన్న కమిటీ ఆధ్వర్యంలో ముఖాముఖి నిర్వహించి ఎంపిక చేయనున్నారు. ఉద్యోగాలకు అర్హుల ఎంపికలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోని కమిటీదే తుది నిర్ణయం అని ప్రకటించినప్పటికీ పలువురు ఆశావహులు తమకే ఉద్యోగాలు దక్కేలా ప్రజాప్రతినిధులతో లాబీయింగ్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

ఐసీడీఎస్ ప్రాజెక్టుల వారీగా ఖాళీలు, దరఖాస్తుల వివరాలు

ప్రాజెక్టు	టీచర్లు	దరఖాస్తులు	ఆయాలు	దరఖాస్తులు
ఆదిలాబాద్ అర్బన్	32	317	63	287
జైనథ్	28	278	54	260
బోథ్	31	572	56	372

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
SARB-II బ్రాంచ్ (20915), ఇ.నెం.1-8-563/1, 1వ అంతస్తు, సంధ్య థియేటర్ ఎదురుగా, ఆర్‌టీసీ క్రాస్ రోడ్స్, చిక్కడపల్లి, హైదరాబాద్ - 500 020.

Appendix - IV-A [See to rule 8(6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) వారికి రుణగ్రహీత/హామీదారు: మెస్సర్స్ కృష్ణ కాటన్ ట్రేడింగ్ కంపెనీ, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ జాదవ్ గోవిందరావు మరియు హామీదారులు / తనఖాదారులు : శ్రీ జాదవ్ ప్రవీణ్ మరియు శ్రీ జాదవ్ నాగేందర్, వీరందరి నివాసం : డి.నెం.4-3-1/126/8ఎ, సంతోష్ నగర్, గీతా ఫ్యూయల్ స్టేషన్ దగ్గర, భైంసా, నిర్మల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం - 504103. వారి నుండి రావలసిన బకాయి మొత్తము తేది.29.10.2026 నాటికి రూ.6,48,41,670/- (అక్షరాల ఆరు కోట్ల నలభై ఎనిమిది లక్షల నలభై ఒక్క వేల ఆరు వందల డెబ్బై రూపాయలు మాత్రమే) (తేది.30.10.2026 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అసెట్ రికవరీ బ్రాంచ్-2, చిక్కడపల్లి, హైదరాబాద్ యొక్క అధీకృత అధికారి వారిచే భౌతిక స్వాధీనత పరుచుకొబడిన బ్యాంక్ తనఖా/చార్జ్‌లో నున్న దిగువ వివరించిన స్థిరాస్తులు "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతిపై తేది:10-12-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ఇందుమూలముగా సూచించటమైనది.

ఇ-వేలం తేదీ : 10-12-2026, సమయం : ఉ॥ 11.00 గంటల నుండి సా॥ 04.00 గంటల వరకు వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 10 ని॥ల అపరిమిత పొడిగింపు కలదు

ధరావత్తు మరియు కెవైసి దాఖ్యమెంట్లు సమర్పించుటకు చివరి తేది మరియు సమయం : తేది:10-12-2026, మ॥ 03.00 గం॥ల లోపు

షెడ్యూలు ఆస్తుల వివరములు

ఆస్తి-1 (ఆస్తి ఐడి : SBIN78622262462): తెలంగాణ రాష్ట్రం - 504103, నిర్మల్ జిల్లా, భైంసా, నిర్మల్ రోడ్డు, ఆనంద్ నగర్, బ్లాక్ నెం.3, వార్డు నెం.4 వద్ద సర్వే నెం.701 లోని ప్లాటు నెం.లు 15 & 16 లోని ఇంటి నెం.4-3-N0001తో గల ఆర్‌సీసీ నివాస భవనం ఆస్తి మొత్తం ఏరియా : 305.55 చ.గ.లు ఆస్తి. భైంసా ఎస్.ఆర్.ఓ, టైటిల్ డీడ్ నెం.3337/2017, రిజిస్టర్డు తేది.22.09.2017 ప్రకారం శ్రీ. గోవిందరావు, తండ్రి : శ్రీ. జాదవ్ దత్తారామ్ గారికి చెందినది. హద్దులు : ఉత్తరం : ప్లాటు నెం.17, తూర్పు : 30'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం : ప్లాటు నెం.52 మరియు 51, పడమర : ప్లాటు నెం.11 మరియు 12. భైంసా ఎస్.ఆర్.ఓ వద్ద తేది.22-09-2017న రిజిస్టరు కాబడిన రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.3373/2017 ప్రకారం శ్రీ జాదవ్ గోవిందరావు, తండ్రి : శ్రీ జాదవ్ దత్తారామ్ గారికి యాజమాన్య హక్కు కల్పించబడినది).

రిజర్వు ధర : రూ.2,25,00,000/- ధరావత్తు : రూ.22,50,000/- బిడ్ పెంపుదల : రూ.25,000/-

ఆస్తి-2 (ఆస్తి ఐడి : SBIN78622262291): భైంసా, కమల థియేటర్ వెనుక, రామ్ గోపాల్ ఏరియా, బ్లాక్ నెం.3, వార్డు నెం.4 వద్ద డోర్ నెం.4-3 3/61/14 మరియు సర్వే నెం.327/ఎ లోని ... [illegible]

రిజర్వు ధర : రూ.37,00,000/- ధరావత్తు : రూ.3,70,000/- బిడ్ పెంపుదల : రూ.25,000/-

ఆస్తి-3 (ఆస్తి ఐడి : SBIN78622262283): [illegible]

రిజర్వు ధర : రూ.52,00,000/- ధరావత్తు : రూ.5,20,000/- బిడ్ పెంపుదల : రూ.25,000/-

ఆస్తి-4 (ఆస్తి ఐడి : SBIN78622262031): [illegible]

రిజర్వు ధర : రూ.54,00,000/- ధరావత్తు : రూ.5,40,000/- బిడ్ పెంపుదల : రూ.25,000/-

[illegible]

తేది: 29-10-2026, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఈనాడు
నిర్మల్
ఆదివారం నవంబరు 1, 2026

పౌష్టికాహారం.. సరకులు మాయం!

న్యూస్‌టుడే, భైంసా:

చిన్నారులు, గర్భిణులు, బాలింతల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తోంది. అర్హులైన లబ్ధిదారులకు నిర్ణీత సమయంలో ఆహారం అందించాల్సి ఉంది. ఇటీవల అంగన్‌వాడీ కేంద్రాలకు దసరా సెలవులు వచ్చాయి. లబ్ధిదారులు నష్టపోకుండా ఉండేందుకు మహిళా అభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ టేక్ హోం రేషన్ (టీహెచ్ఆర్) అందించాలని ఆదేశాలు జారీ చేసింది. దీని ప్రకారం కేంద్రాల్లో వండిన భోజనం స్థానంలో సెలవు దినాలకు సంబంధించిన పౌష్టికాహార సరకులను లబ్ధిదారుల ఇళ్లకే అందించాలి. అనేక కేంద్రాల్లో సరకుల ను పంపిణీ చేయలేదని తెలుస్తోంది.

12 రోజుల కోటా

☛ దసరా పండగకు అక్టోబరు 10 నుంచి 21 వరకు అంగన్‌వాడీ కేంద్రాలను సెలవులు ఇచ్చారు. 22 నుంచి యథావిధిగా నిర్వహించాలని ఆదేశాలు ఉన్నాయి. 12 రోజుల సెలవుల సరకులను ఇప్పటికీ అనేక కేంద్రాల్లో పంపిణీ చేయలేదని లబ్ధిదారుల ద్వారా తెలుస్తోంది. సంబంధిత అధికారుల పర్యవేక్షణ, తనిఖీలు లేకపోవడం.. దసరా సెలవుదినాల్లో సరకులు ఇస్తారని లబ్ధిదారులకు తెలియకపోవడం నిర్వాహకులకు కలిసొచ్చిందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

☛ కేంద్రాలు తెరుచుకున్నాక, సెలవులకు సంబంధించిన సరకులు ఇవ్వకుండానే నిత్యం అందించే పౌష్టికాహారం పొందినట్లు లబ్ధిదారుల నుంచి సంతకాలు తీసుకుంటూ రికార్డుల్లో నమోదు చేస్తున్నారని.. ఈ వ్యవహారం భైంసా, ముథోల్ ప్రాజెక్టు పరిధిలో ఎక్కువ కొనసాగుతున్నాయన్న ఆక్షేపణలు వినిపిస్తున్నాయి.

జిల్లాలో ..	
ప్రాజెక్టులు	04
అంగన్‌వాడీ కేంద్రాలు	926
చిన్నారులు	57,874
గర్భిణులు	5,736
బాలింతలు	3,839

లబ్ధిదారులు హక్కుగా తీసుకోవాలి

దసరా సెలవులు 12 రోజులు కాగా వాటిలో ఆదివారాలు, ఒక సెలవు దినం రావడంతో తొమ్మిది రోజులకు సంబంధించిన సరకులు అందిస్తున్నారు. లబ్ధిదారులకు పంపిణీ చేయలేదనే విషయం మా దృష్టికి రాలేదు. ఎవరైనా పంపిణీ చేయకపోతే చర్యలు తప్పవు. లబ్ధిదారులు పొందకుంటే హక్కుగా తీసుకోవాలి. సమస్య ఉంటే ఫిర్యాదు చేయొచ్చు.

- అంజలీన్ వర్మ, సీడీపీవో, ఐసీడీఎస్ ప్రాజెక్టు, భైంసా



బాసరకు చేరుకొన్న కృష్ణశిల

బాసరలోని జ్ఞాన సరస్వతీ అమ్మవారి గర్భాలయం నిర్మాణానికి ఉపయోగించే కృష్ణశిల శనివారంబాసరకు చేరుకుంది. దానికి బాసర ఆలయ వేదపండితులు ప్రత్యేక పూజలు చేశారు. నిర్మాణ పనులు చేసే దాత తరపు ఇంజినీర్లకు అప్పగించారు. - బాసర (ముథోల్), న్యూస్‌టుడే

ఫిర్యాదులొస్తేనే.. కదులుతారా?

ఆక్రమణలపై అధికారుల మీనమేషాలు

నిర్మల్ పట్టణంలోని ధర్మసాగర్ చెరువు ఎఫ్‌టీఎల్‌లో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారంటూ ఇటీవల ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఆ నిర్మాణాన్ని తొలగించారు. ఇసుక, కంకర కుప్పలను జప్తు చేశారు.

జిల్లా కేంద్రంలోని భీమన్నగుట్ట సమీపంలో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమిస్తున్నారంటూ గతంలో ఎమ్మెల్యే చేసిన ఫిర్యాదుతో స్పందించిన అప్పటి కలెక్టర్.. క్షేత్ర స్థాయిలో పరిశీలించి అక్రమ నిర్మాణాలను కూల్చేశారు. ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించాలని అధికారులను ఆదేశించారు.

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే:

ఫిర్యాదులొస్తే, క్షేత్రస్థాయిలో ఆందోళనలు జరిగితే తప్ప అధికారులు ఆక్రమణలు, ఆక్రమాల విషయంలో మొద్దు నిద్ర నటిస్తున్నారు. ఫలితంగా చిత్తశుద్ధితో పనిచేయాల్సిన అధికారుల్లో కొందరు పైరవీలు, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గుతూ ప్రజాసంక్షేమాన్ని, భవిష్యత్తు అవసరాలను విస్మరిస్తున్నారని, పరోక్షంగా ఆక్రమణదారులకు సహకరిస్తున్నారనే ఆరోపణలు పెరుగుతున్నాయి.

ఉన్నవి ఎన్నో..

గతంలో నిర్మల్ గ్రామీణ మండలం కొండాపూర్ సమీపంలోని ఓ చెరువు భూమిలో పిల్లర్లను నిర్మించడంపై ఆగ్రహం వ్యక్తమైంది. ఫిర్యాదులు రావడంతో స్పందించిన అధికారులు వాటిని హుటాహుటిన కూల్చేశారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలు, అసైన్డ్ భూములు, చెరువు శిఖం, ఎఫ్‌టీఎల్ ప్రాంతం, అటవీ భూములు, కందకాలు, చెరువు కట్టలు.. ఇలా ప్రదేశం ఏదైనా కబ్జా చేసేందుకు సిద్ధమవుతున్నారు. అలాంటి స్థలాలు ఎక్కడ ఉన్నా ఆక్రమణలకు వెనుకాడటం లేదు. జిల్లావ్యాప్తంగా ఈ పరిస్థితులు కనిపిస్తున్నాయి.

ఏం చేస్తున్నట్లు..!

జరిగిన సంఘటనలు చూస్తుంటే అధికారులు ఎంత ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారో అర్థమవుతుంది. రోజుల తరబడి చేస్తే తప్ప నిర్మాణ పనులు సాగవు. అలాంటి వాటిని ముందే గుర్తించి అడ్డుకుంటే పరిస్థితి తీవ్రమయ్యే అవకాశం ఉండదు. కానీ, నిర్మాణాలు యథేచ్ఛగా సాగిపోతున్నాయి. ఎప్పుడైనా, ఎవరి నుంచైనా ఆరోపణలు, ఫిర్యాదులు వస్తేనే చర్యలకు ఉపక్రమిస్తున్నారు. ఆక్రమణలు మొదలైనప్పుడే అడ్డుకోకుండా, అలాంటివి గుర్తించకుండా.. అధికారులు, సిబ్బంది ఏం చేస్తున్నారనేది సందేహాస్పదమే.



కూల్చేసిన ప్రహరీ (వృత్తంలో)

☛ ప్రభుత్వ స్థలాలను ఆక్రమించినా, కబ్జా చేసినా చర్యలు తప్పవని హెచ్చరిస్తున్న అధికారులు ఆచరణలో మాత్రం అంతగా స్పందించడం లేదనే విమర్శలు పెరుగుతున్నాయి. చాలా సందర్భాల్లో మొక్కుబడిగా వ్యవహరిస్తున్నారు. కళ్లముందే ఆక్రమణలు కనిపిస్తున్నా.. ఫిర్యాదులు లేవనో, సరైన పత్రాల్లేవనో, ఇతర కారణాలను సాకుగా చూపుతూ సమస్యను దాటవేసే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా నిర్మల్ పట్టణంలోని కందకాల ఆక్రమణల విషయంలో ఈ విషయం ప్రస్ఫుటమవుతోంది. స్థానికుల ఆగ్రహానికి కారణమవుతోంది.

చేను దాటని తెల్ల బంగారం

కుంటాల, న్యూస్‌టుడే:

వాణిజ్య పంటల్లో ప్రధానమైనది పత్తి. తెల్లబంగారంగా పిలిచే ఈ పంట పండించాలంటే అనేక కష్టాలు తప్పడం లేదు. పత్తితీతకు కూలీల కొరత తీవ్రంగా వేధిస్తోంది. మేఘావృతమైన ఆకాశం, వాతావరణ పరిస్థితులు రైతులను కలవరపాటుకు గురిచేస్తున్నాయి. ఏ గ్రామంలో చూసిన పంట క్షేత్రాలు తెల్లగా నిండు పత్తితో దర్శనమిస్తున్నాయి. సకాలంలో లభించని కూలీల కారణంగా చేను దాటని పత్తి పంట ఆందోళన కలిగిస్తోంది. మార్కెట్‌లో గిట్టుబాటు ధరలు పలుకుతుండటంతో సకాలంలో సొమ్ము చేసుకుందామని భావిస్తున్నా ప్రతికూల పరిస్థితులతో సతమతమవుతున్నారు. అకాల వర్షం కురిస్తే నాణ్యతపై ప్రభావం చూపుతుంది. ఈ పరిణామం కర్షకులను ఇబ్బంది పెడుతోంది. పత్తితీతకు కూలీల కొరత, యంత్రీకరణ సదుపాయం లేమి, వాతావరణ పరిస్థితులు, తదితర సమస్యలతో ఆందోళన తప్పడం లేదు. వరి, సోయా, శనగ, కంది, మినుము, పెసర, మొక్కజొన్న, జొన్న, ఇతరత్రా పంటలకు యంత్రాలు అందుబాటులోకి వచ్చాయి. నూర్పిడి పనులు సులువుగా అవుతున్నాయి. కేవలం పత్తితీతకు మాత్రమే శ్రామిక శక్తి అవసరమవుతోంది. గతంలో రైతులు ఇంటిల్లిపాది పనులు చేసేవారు. ఇప్పుడా పరిస్థితులు లేవు. దీంతో పరస్పర బదిలీలు సైతం లేకుండాపోయాయి. పత్తి తీతకు వంద శాతం కూలీలపైనే ఆధారపడాల్సి వస్తోంది. గతంలో మహారాష్ట్ర వలస కూలీలు వస్తే పనులు సకాలంలో పూర్తయ్యేవి. ప్రస్తుతం వారి రాక సైతం కొంత మేర తగ్గింది. ఉన్న కొద్దిపాటి కూలీలకు డిమాండ్ అధికంగా ఉండటంతో కూలీ ధరపై ప్రభావం చూపుతోంది. దీంతో గిట్టుబాటు కావడం లేదని రైతులు వాపోతున్నారు. ఏమి చేయలేని పరిస్థితుల్లో వేచి చూసే ధోరణిలో ఉండిపోతున్నారు.



కల్లూరు శివారులో కూలీల కొరత కారణంగా పత్తి చేనులో పరిస్థితి

రైతుల సంక్షేమానికి అగ్రిస్టాక్ టాస్క్‌ఫోర్స్ పనిచేయాలి

నిర్మల్, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని జిల్లాస్థాయి అగ్రిస్టాక్ టాస్క్‌ఫోర్స్ కమిటీ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన జిల్లాస్థాయి అగ్రిస్టాక్ టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వ్యవసాయం, అనుబంధ రంగాల్లో డిజిటల్ విధానాలను అమలు చేస్తూ రైతులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రతి శాఖ సమాచారం, గణాంకాల నిర్వహణ కీలకమని చెప్పారు. అగ్రిస్టాక్ ద్వారా వ్యవసాయ రంగంలో డిజిటల్ సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



ప్రమాదకరంగా పంట వ్యర్థాలు

పంటలను ఆరబోసుకునేందుకు ప్రధాన రహదారులను ఉపయోగించుకుంటున్న రైతులు పంట అమ్మకం తరువాత వ్యర్థాలను రోడ్లపైనే వదిలేస్తున్నారు. లక్ష్మణచాంద మండల కేంద్ర ప్రధాన రహదారిపై రాచాపూర్ నుంచి చింతల్‌చాంద వరకు పలు చోట్ల పంట వ్యర్థాలు రహదారిపై వదిలేశారు. వాహనదారులు ఏ మాత్రం అజాగ్రత్తగా ప్రయాణించినా ప్రమాదం జరిగే అవకాశం ఉందని వాహనదారులు వాపోతున్నారు. పంట వ్యర్థాలు తొలగించి.. ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. - లక్ష్మణచాంద, న్యూస్‌టుడే

పటేల్ జీవితం ఆదర్శప్రాయం

నిర్మల్, న్యూస్‌టుడే: సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ఐక్యత స్ఫూర్తితో ముందుకు సాగాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా పిలుపునిచ్చారు. భారత తొలి ఉప ప్రధాని, హోంశాఖ మాజీ మంత్రి పటేల్ జయంతి సందర్భంగా శనివారం కలెక్టరేట్‌లో జాతీయ ఐక్యత దినోత్సవం నిర్వహించారు. అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు. పటేల్ జీవితం ఆదర్శప్రాయమని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకపాత్ర పోషించడంతోపాటు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అనేక సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసిన ఉక్కు మనిషి అని కొనియాడారు. అదనపు కలెక్టర్లు వెంకట మాధవరావు, రాఠోడ్ రమేశ్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ఉద్యోగులు

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

నిర్మల్ గ్రామీణం, న్యూస్‌టుడే: నిర్మల్ పట్టణ శివారులోని మంజులాపూర్ ఎల్‌పీసీ కార్యాలయ ప్రాంతంలో విద్యుత్తు లైన్ పనుల దృష్ట్యా సాయిబాబా ఆలయం, ఎల్‌పీసీ కార్యాలయ ప్రాంతం, ఎస్సీ కాలనీ, మీసేవ, ఏడీసీసీ బ్యాంకు ప్రాంతంలో ఆదివారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పట్టణ ఏడీఈ కె.శ్రీనివాస్‌రావు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఎంట్రెన్స్ లేకున్నా B.Ed.
మేనేజ్‌మెంట్ సీట్స్
వాయిదాల్లో ఫీజు!
LAST CHANCE
JN కాలేజి
వేములవాడ
☏: 92469 32088

NARENDRA DEGREE & P.G. COLLEGE
ARMOOR, Dist. Nizamabad
(Affiliated to Telangana University)
Few Management Seats are Available
Courses: M.Sc. Maths, Nutrition Physics, Chemistry, Botany, Zoology, Computer Science.
M.A. - English, Telugu, Political Science.
M.Com.
Cell: 9121744331, 9441857137
7842416151, 9505689858

ఎంట్రెన్స్ లేకున్నా B.Ed.
Management Seats Available
Shree Vashista College of Education
Alugunoor, Karimnagar
7794875750, 8247324772

VIJETHA DEGREE & PG COLLEGE, ARMOOR
MANAGEMENT SEATS AVAILABLE
Course: M.Sc-Nutrition, Zoology, Maths,
MA - Telugu, English
Last date: 5-11-2026
9490512234
7989298981
90595 57558

పదవీ విరమణ శుభాకాంక్షలు
Teaching Non Teaching Staff Members & Students
LITTLE SCHOLARS HIGH SCHOOL E/M
New Lolam, Dilawarpur (Mdl) Nirmal (Dist) Cell: 9912940301

LOSS OF PASSPORT
I, MANTENA SRIKANTH S/o. MANTENA BHAJANNA, R/o. H.No. 5-8-42, Budhawarpet, Nirmal Urban, Nirmal Dist. have lost my Indian Passport No. S0712127 (Proceeding to Bus stand Nirmal from my residence) If anyone found please inform at the above address.
Contact No 90529 22933

SSR DEGREE & PG COLLEGE (Autonomous)
Near: Rajiv Gandhi Auditorium, Khaleelwadi, Nizamabad
Admission Notification for Spot/Management Seats
College Code: 5029
Applications are invited from eligible students for Vacant/Left over seats in the following courses for the Academic Year 2026-27
M.A. - Political Science, English, Telugu
M.Sc. - Maths, Physics, Botany, Biotechnology, Zoology, Nutrition
Applications and instructions to candidates can be had from the college office. The Last date for Spot admissions is 06-11-2026. Admission will be made as per the guidelines of TGCHE and CPGET.
Mobile No. 9247591074
Sd/ Secretary/Correspondent

ముందే సిద్ధమవుదాం.. ముప్పును తప్పిద్దాం

ఆదిలాబాద్ వ్యవసాయం, న్యూస్‌టుడే:

ఎల్‌నినో హెచ్చరిస్తోంది. జిల్లాలో కరవు పరిస్థితులు ఉన్నాయి. సాగు నీటితో పాటు తాగునీటికి సమస్య ఏర్పడే అవకాశం ఉంది. ఓ వైపు పొదుపుగా వాడుకోమని ప్రభుత్వం చెబుతోంది. మరో వైపు వర్షం, వృథా నీటిని ఇంకించే పనులు చేపట్టాలని చెబుతున్నా, ప్రజలు, అధికారులు ఇంకుడు గుంతల నిర్మాణంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. గతేడాది జలసిరిలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిన ఆదిలాబాద్, నాలుగో స్థానంలో నిలిచిన మంచిర్యాల జిల్లాలు నేడు ఇంకుడు గుంతలు తవ్వించడంలో వెనకబడిపోయాయి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు ఇంకుడు గుంతల నిర్మాణాలపై దృష్టి సారించాల్సిన అవసరముంది.

జిల్లాల వారీగా ఇంకుడు గుంతల వివరాలు

జిల్లా	ఉన్నవి	మంజూరు	పూర్తి
ఆదిలాబాద్	32,912	17,913	00
కుమురంభీం	68,652	6,740	00
మంచిర్యాల	59,786	7,355	06
నిర్మల్	31,852	17,800	124

జిల్లాలో నెలకొన్న వాతావరణ పరిస్థితులతో భూగర్భజలమట్టం తగ్గిపోయింది. వర్షాభావం వల్ల గత నెలలో భూగర్భ జలం 4 మీటర్ల లోతుకు చేరుకున్నాయి. తొమ్మిది మండలాల్లో 10 మీటర్ల లోతులోకి వెళ్లాయి. వేసవిలో మరింత కిందికి పడిపోయే వీలుంది. ప్రస్తుతం ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవడం, వచ్చే వర్షాకాలం నాటికి కుంటలు, ఇంకుడు గుంతలు, చెక్‌డ్యాంలు, నిర్మించుకోవలసిన అవసరం ఉంది.

నాడు ఆదర్శం.. నేడు

కేంద్ర జలశక్తి శాఖ ప్రకటించిన 6వ జాతీయ జల అవార్డులలో జల్ సంచయ్ జన్ భాగీదారీ విభాగం కింద రాష్ట్రంలోనే ఆదిలాబాద్ జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. ప్రజల భాగస్వామ్యంతో 98 వేలకు పైగా జల సంరక్షణ పనులు పూర్తి చేసి ఈ ఘనతను సాధించింది. వర్షం నీటిని ఇంకించేందుకు ఇంకుడు గుంతలు, కుంటలు, చెక్‌డ్యాంలు, గుట్టల వద్ద కందకాలు, బోర్‌వెల్ రీఛార్జి, రూఫ్ వాటర్ ఇంకుడు గుంతలు నిర్మించేందుకు అవకాశాలు ఉన్నాయి.

ఇంకుడు గుంత నిర్మాణానికి రూ.6,650 ప్రభుత్వం ఇస్తోంది. వీబీ జీరాంజీ పథకం కింద పనులు చేపట్టేందుకు వీలుంది. మెటీరియల్‌కు రూ.5,100 పోనూ కూలీ ఖర్చు రూ.1000 ఉంటుంది. వీటితో పాటు బోర్‌వెల్ రీఛార్జి పనులు చేసుకునేందుకు రూ.34,150 చెల్లిస్తారు. నాలుగు అడుగుల పొడవు, వెడల్పు ఆరు అడుగుల లోతులో ఇంకుడు గుంత తవ్వాలి. అధికారుల సూచనల మేరకు గులకరాళ్లు, ఇసుక తదితర వాటిని నింపాల్సి ఉంటుంది. ఇంటిపైన, ఆవరణలో కురిసిన వర్షం, వృథా నీరు సైతం ఇంకుడు గుంతలోకి వెళ్లేలా ఏర్పాట్లు చేసుకోవాలి.

ప్రభుత్వ ఆదేశాల మేరకు తొలివిడతలో గ్రామానికి కనీసం 50 ఇంకుడు గుంతలు పూర్తి చేయాలని అధికారులు సిబ్బందికి లక్ష్యం కేటాయించారు.

చివరికి తాలు పోయి.. దిగుబడిపై ప్రభావం

కుంటాల, న్యూస్‌టుడే: వానాకాలంలో చాలా ప్రాంతాల్లో ఆరంభంలో వరి పైరు ఆశాజనకంగా కనిపించింది. అయితే చివరి దశలో కొన్ని ప్రదేశాల్లో మొగి పురుగు ఆశించి వరి గెలలు తెల్లగా మారి తాలుపోయాయి. కాండం భాగంలో మొగి పురుగు లద్దె వేసి వరి పైరు పొట్ట దశకు చేరగానే కాండాన్ని తొలిచి వేస్తుండటంతో సమస్య ఎదురవుతోంది. అనేకసార్లు సస్యరక్షణ చర్యలు చేపట్టినా ఫలితం శూన్యం. సన్న రకం, దొడ్డు రకం వరి పంటపై తీవ్ర ప్రభావం నెలకొంది. మరో పదిహేను రోజుల్లో కోతకు వస్తుందని భావించగా ఉఫతిరగడం(కాండం తొలిచే పురుగు)తో పదిశాతం దిగుబడి నష్టపోవాల్సి వస్తుందని కర్షకులు ఆందోళన చెందుతున్నారు. వరి పంటలో గతంలో ఇంతగా పురుగు ఉద్ధృతి ఉండేది కాదు వాతావరణ మార్పులతోనే ఇలాంటి సమస్యలు ఉద్ధృతమవుతున్నాయని, సస్యరక్షణ చర్యలు చేపట్టినా ప్రయోజనం ఉండదని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం నిర్మల్ జిల్లా శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ పేర్కొన్నారు. గింజలు పాలు తాగే దశలో ఉండటంతో నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా నీటి తడులు అందించాలని సూచించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఏర్పాట్లు

నిర్మల్ అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ జూనియర్స్ విభాగం పోటీలకు ఏర్పాట్లు శనివారం పూర్తి చేశారు. ఆదివారం ప్రారంభం కానున్న టోర్నీ సందర్భంగా మైదానాలను సిద్ధం చేశారు. సోమవారం పోటీలు ముగియనున్నాయని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి క్రీడాకారులు హాజరుకానున్నారని అసోసియేషన్ బాధ్యులు చెప్పారు. వారికి వసతి, భోజనం, తదితర సదుపాయాలు కల్పించామని తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ఏర్పాట్లు చేస్తున్న అసోసియేషన్ బాధ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు

అలవోకగా బరువులెత్తి.. జాతీయ స్థాయికి ఎంపికై

ఖానాపూర్, న్యూస్‌టుడే: ఆటల్లో మెలకువలు తెలియకున్నా.. పట్టుదల, సాధించాలనే తపన ఉంటే విజయానికి బాటలు వేయవచ్చని ఈ బాలిక నిరూపించింది. శిక్షణ తీసుకోకున్నా అలవోకగా బరువులెత్తి ఖానాపూర్ పట్టణానికి చెందిన పదోతరగతి విద్యార్థి రాగం విజ్ఞత అద్భుతాలు సృష్టించింది. ఆమెలోని ప్రతిభను గుర్తించిన ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో అండర్-19 విభాగంలో వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో మెరిసింది. ఉత్తమ ప్రతిభ కనబర్చి దిల్లీలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యింది. తెలంగాణ రాష్ట్రం తరఫున పాల్గొంటోంది. ఖానాపూర్ పట్టణంలోని విద్యానగర్ కాలనీకి చెందిన రాగం గణేష్-రాజమణి కూతురు విజ్ఞత. ఖానాపూర్ మండలం మస్కాపూర్ పీఎంశ్రీ పాఠశాలలో పదోతరగతి చదువుతోంది. తండ్రి గణేష్ పట్టణంలో కేబుల్ టీవీ నడుపుతున్నారు. తల్లి రాజమణి గృహిణి.



రాగం విజ్ఞత

జిల్లాలో తొలి స్వర్ణ పతకం విజేత

అక్టోబర్ 15, 16 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించిన 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ స్టేట్ లెవల్ వెయిట్ లిఫ్టింగ్ టోర్నమెంట్ కమ్ సెలెక్షన్స్ 2026-27లో పాల్గొన్న విజ్ఞత 69 కేజీల బరువును సులువుగా ఎత్తి విజేతగా నిలిచింది. బరువులు ఎత్తడంలో ప్రథమస్థానంలో నిలిచి స్వర్ణ పతకం గెలుచుకుంది. వెయిట్ లిఫ్టింగ్‌లో నిర్మల్ జిల్లాలో తొలిసారిగా స్వర్ణం సాధించి చరిత్ర సృష్టించింది. దిల్లీలో శనివారం ప్రారంభమైన జాతీయస్థాయి పోటీల్లో రాష్ట్రం తరపున వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొననుందని పీఈటీ ఇమ్రాన్, ప్రధానోపాధ్యాయుడు జాడి శ్రీనివాస్ తెలిపారు. విజ్ఞతకు ఓకేఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఒడ్డేపల్లి కృష్ణం రాజు ఆర్థికసాయం అందజేశారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో విజ్ఞతను సత్కరించారు. గతంలో స్థానికంగా, జిల్లా స్థాయిలో జరిగిన పోటీల్లో విజ్ఞత అయిదో స్థానంలో నిలిచింది. పట్టుదలతో నిత్యం శ్రమించి స్థానాన్ని మెరుగుపరుచుకుంది. జాతీయస్థాయి పోటీల్లో విజ్ఞత స్వర్ణం సాధించి అంతర్జాతీయ పోటీలకు ఎంపిక కావాలని ఉపాధ్యాయులు, పట్టణవాసులు కోరుతున్నారు.

ఎజెండాపై అభ్యంతరాలు..

భైంసా, న్యూస్‌టుడే: పురపాలక కార్యాలయంలో ఛైర్మన్ తూమొల్ల దత్తాత్రి అధ్యక్షతన శనివారం నిర్వహించిన సాధారణ సమావేశంలో పాలకవర్గం ప్రవేశపెట్టిన ఎజెండాపై ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలిపారు. పారిశుద్ధ్య పనుల నిర్వహణకు స్వచ్ఛ ఆటో పథకం, మాస్టర్ ప్లాన్ అమలు, జనరల్ ఫండ్ నుంచి రూ.15 లక్షలతో అభివృద్ధి పనులు, రూ.1.55 లక్షలతో బిల్లుల చెల్లింపు అంశాలను ఎజెండాలో పొందుపర్చారు. ఈ అంశాలు చర్చకు రాగా అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య భేదాభిప్రాయాలతో ఆమోదం లభించలేదు. దీంతో ఓటింగ్ పద్ధతి అనుసరించగా ఇరు పక్షాలకు 13 చొప్పున సమాన ఓట్లు రావడంతో ఎజెండాలోని అంశాలు ఆమోదం పొందలేదు. దీంతో తీర్మానాల ఆమోదానికి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్‌కు లేఖ రాసినట్లు కమిషనర్ జాదవ్ సంతోశ్ తెలిపారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
SARB-II బ్రాంచ్ (20945), ఇ.నెం.1-8-563/1, 1వ అంతస్తు, సంధ్య థియేటర్ ఎదురుగా, ఆర్‌టీసీ క్రాస్ రోడ్స్, చిక్కడపల్లి, హైదరాబాద్ - 500 020.
Appendix - IV-A [See to rule 8(6)]
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)
సెక్యూర్డ్ క్రెడిటార్ (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) వారికి ఋణగ్రహీత/హామీదారు: మెస్సర్స్ కృష్ణ కాటన్ ట్రేడింగ్ కంపెనీ, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ జాధవ్ గోవిందరావు మరియు హామీదారులు / తనఖాదారులు : శ్రీ జాధవ్ ప్రవీణ్ మరియు శ్రీ జాధవ్ నాగేందర్, వీరందరి నివాసం : డి.నెం.4-3-1/126/8ఎ, సంతోష్ నగర్, గీతా ప్యాలెస్ ఫంక్షన్ దగ్గర, భైంసా, నిర్మల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం - 504103. వారి నుండి రావలసిన బకాయి మొత్తము తేది.29.10.2026 నాటికి రూ.6,48,41,670/- (అక్షరాల ఆరు కోట్ల నలభై ఎనిమిది లక్షల నలభై ఒక్క వేల ఆరు వందల డెబ్బై రూపాయలు మాత్రమే) (తేది.30.10.2026 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అసెట్ రికవరీ బ్రాంచ్-2, చిక్కడపల్లి, హైదరాబాద్ యొక్క అధీకృత అధికారి వారిచే భౌతిక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/ఛార్జ్‌లో నున్న దిగువ వివరించిన స్థిరాస్తులు "ఎక్కడ ఎలా ఉన్నది అలాగే" "ఏది ఎలా వుంటే అలాగే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతిపై" తేది:10-12-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.
ఇ-వేలం తేది : 10-12-2026, సమయం : ఉ॥ 11.00 గంll ల నుండి సా॥ 04.00 గంll ల వరకు వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 10 ని॥ల అపరిమిత పొడిగింపు కలదు.
ధరావత్తు మరియు కెవైసి డాక్యుమెంట్లు సమర్పించుటకు చివరి తేది మరియు సమయం : తేది:10-12-2026, ఉ॥ 09.00 గంll ల లోపు
షెడ్యూలు ఆస్తుల వివరములు
ఆస్తి-1 (ఆస్తి ఐడి : SBIN78622262462): తెలంగాణ రాష్ట్రం - 504103, నిర్మల్ జిల్లా, భైంసా, నిర్మల్ రోడ్డు, ఆనంద్ నగర్, బ్లాక్ నెం.3, వార్డు నెం.4 వద్ద సర్వే నెం.701 లోని ప్లాటు నెం.లు 15 & 16 లోని ఇంటి నెం.4-3-NI0001తో గల ఆర్‌సిసి నివాస భవనం ఆస్తి. మొత్తం ఏరియా : 305.65 చ॥గు॥లు ఆస్తి, భైంసా ఎస్.ఆర్.ఓ., టైటిల్ డీడ్ నెం.3337/2017, రిజిస్టర్డు తేది.22.09.2017, ప్రకారం జె. గోవిందరావు, తండ్రి : జె. జాధవ్ దత్తారామ్ గారికి చెందినది. హద్దులు : ఉత్తరం : ప్లాటు నెం.17, తూర్పు : 30'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం : ప్లాటు నెం.52 మరియు 51, పడమర : ప్లాటు నెం.11 మరియు 12.
(భైంసా ఎస్.ఆర్.ఓ వద్ద తేది.22-09-2017న రిజిస్టరు కాబడిన రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.3373/2017 ప్రకారం శ్రీ జాధవ్ గోవిందరావు, తండ్రి : శ్రీ జాధవ్ దత్తారామ్ గారికి యాజమాన్య హక్కు కల్పించబడినది).
రిజర్వు ధర : రూ.2,25,00,000/- ధరావత్తు : రూ.22,50,000/- బిడ్ పెంపుదల : రూ.25,000/-
ఆస్తి-2 (ఆస్తి ఐడి : SBIN78622262291): భైంసా, కమల థియేటర్ వెనుక, రామ్ గోపాల్ ఏరియా, బ్లాక్ నెం.3, వార్డు నెం.4 వద్ద డోర్ నెం.4-3 3/61/14 మరియు సర్వే నెం.327/ఎ లోని ఆర్‌సిసి కమర్షియల్ మరియు నివాస ప్లాటు నెం.లు 89 & 90ల యావత్తు ఆస్తి. మొత్తం ఏరియా : 66.66 చ॥గు॥లు ఆస్తి, భైంసా ఎస్.ఆర్.ఓ., టైటిల్ డీడ్ నెం.2784/2013, రిజిస్టర్డు తేది.27.06.2013 ప్రకారం శ్రీ జాధవ్ నాగేందర్, తండ్రి : శ్రీ జాధవ్ గోవిందరావు గారి పేరున కలదు. హద్దులు : ఉత్తరం : ఓపెన్ ప్లాటు నెం.91, తూర్పు : 20'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం : ఓపెన్ ప్లాటు నెం.88, పడమర : ఓపెన్ ప్లాటు నెం.74 & 75.
(భైంసా ఎస్.ఆర్.ఓ వద్ద తేది.27-06-2013న రిజిస్టరు కాబడిన రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.2784/2013 ప్రకారం శ్రీ జాధవ్ నాగేందర్, తండ్రి : శ్రీ జాధవ్ గోవిందరావు గారికి యాజమాన్య హక్కు కల్పించబడినది).
రిజర్వు ధర : రూ.37,00,000/- ధరావత్తు : రూ.3,70,000/- బిడ్ పెంపుదల : రూ.25,000/-
ఆస్తి-3 (ఆస్తి ఐడి : SBIN78622226263): తెలంగాణ రాష్ట్రం, నిర్మల్ జిల్లా, బాసర మండలం, బాసర గ్రామం మరియు గ్రామ పంచాయితీ, కమ్మ సంఘం భవనం ప్రక్కన, సర్వే నెం.504/ఇ లోని నివాస ఓపెన్ ప్లాటు నెం.లు 01 & 02ల యావత్తు ఆస్తి. మొత్తం ఏరియా : 632.06 చ॥గు॥లు ఆస్తి, ఎ) ప్లాటు నెం.1 కొరకు భైంసా ఎస్.ఆర్.ఓ., టైటిల్ డీడ్ నెం.1610/2008, రిజిస్టర్డు తేది. 09.05.2008 మరియు బి) ప్లాటు నెం.2 కొరకు భైంసా ఎస్.ఆర్.ఓ., టైటిల్ డీడ్ నెం.1416/2008, రిజిస్టర్డు తేది. 21.04.2008 ప్రకారం శ్రీ జాధవ్ గోవిందరావు, తండ్రి : శ్రీ జాధవ్ దత్తారామ్ (రెండు సేల్ డీడ్‌లు కలిగి ఉన్నారు) గారి పేరున కలదు. ప్లాటు నెం.01 హద్దులు : ఉత్తరం: ఇరుగు పొరుగు వారి భూమి, దక్షిణం : ప్లాటు నెం.2, తూర్పు : 60'-0" వెడల్పు రోడ్డు, పడమర : ప్లాటు నెం.18 & 19. ప్లాటు నెం.02 హద్దులు : ఉత్తరం : ప్లాటు నెం.1, దక్షిణం : ప్లాటు నెం.3, తూర్పు : 60'-0" వెడల్పు రోడ్డు, పడమర : ప్లాటు నెం.17 & 18.
(1. ప్లాటు నెం.1 కొరకు భైంసా ఎస్.ఆర్.ఓ., రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.1610/2008, రిజిస్టర్డు తేది. 09.05.2008 మరియు 2. ప్లాటు నెం.2 కొరకు భైంసా ఎస్.ఆర్.ఓ., రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.1416/2008, రిజిస్టర్డు తేది. 21.04.2008 ప్రకారం శ్రీ జాధవ్ గోవిందరావు, తండ్రి : శ్రీ జాధవ్ దత్తారామ్ గారికి యాజమాన్య హక్కు కల్పించబడినది).
రిజర్వు ధర : రూ.52,00,000/- ధరావత్తు : రూ.5,20,000/- బిడ్ పెంపుదల : రూ.25,000/-
ఆస్తి-4 (ఆస్తి ఐడి : SBIN78622262031): తెలంగాణ రాష్ట్రం-504103, నిర్మల్ జిల్లా, భైంసా, ఎ.పి. నగర్, సర్వే నెం.161/ఎ లోని ప్లాటు నెం.31, 32, 32/1, 32/2లలో గల కమర్షియల్ ప్లాటు యావత్తు ఆస్తి. 1) భైంసా ఎస్.ఆర్.ఓ., టైటిల్ డీడ్ నెం.3230/2013, రిజిస్టర్డు తేది. 12.08.2013 మరియు 2) తెలంగాణ రాష్ట్రం, భైంసా ఎస్.ఆర్.ఓ., టైటిల్ డీడ్ నెం.851/2014, రిజిస్టర్డు తేది. 10.03.2014 ప్రకారం శ్రీ జాధవ్ ప్రవీణ్, తండ్రి : శ్రీ జాధవ్ గోవిందరావు (రెండు సేల్ డీడ్‌లు కలిగి ఉన్నారు) గారి పేరున కలదు. ప్లాటు నెం.31 హద్దులు : ఉత్తరం: ప్లాటు నెం.30, దక్షిణం : ప్లాటు నెం.32, 32/1, 32/2, తూర్పు : రోడ్డు, పడమర : ప్లాటు నెం.54. ప్లాటు నెం.32 హద్దులు : ఉత్తరం: ప్లాటు నెం.31, దక్షిణం : ప్లాటు నెం.33, తూర్పు : పార్ట్ (బి) కి బైపాస్ రోడ్డు, పడమర : ప్లాటు నెం.54. ప్లాటు నెం.32/1 హద్దులు : ఉత్తరం: ప్లాటు నెం.31, దక్షిణం : ప్లాటు నెం.33, తూర్పు : రోడ్డు, పడమర : ప్లాటు నెం.32. ప్లాటు నెం.32/2 హద్దులు : ఉత్తరం: ప్లాటు నెం.31, దక్షిణం : ప్లాటు నెం.33, తూర్పు : ప్లాటు నెం.32, పడమర : ప్లాటు నెం.54.
(భైంసా ఎస్.ఆర్.ఓ వద్ద తేది.12-08-2013న రిజిస్టరు కాబడిన రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.3230/2013 మరియు భైంసా ఎస్.ఆర్.ఓ. వద్ద తేది.10.03.2014న రిజిస్టరు కాబడిన రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.851/2014 ప్రకారం శ్రీ జాధవ్ ప్రవీణ్, తండ్రి : శ్రీ జాధవ్ గోవిందరావు గారికి యాజమాన్య హక్కు కల్పించబడినది).
రిజర్వు ధర : రూ.54,00,000/- ధరావత్తు : రూ.5,40,000/- బిడ్ పెంపుదల : రూ.25,000/-
పై ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : తేది:02-11-2026 నుండి 08-12-2026 వరకు ఉ॥11.00 గంll ల నుండి సా॥ 05.00 గంll ల వరకు
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసినంత వరకు ఏవైనా ఎన్‌కంబరెన్స్ : లేవు
ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1. పైన పేర్కొన్న ఆస్తి యొక్క ఇ-వేలంలో పాల్గొనదానికి భావి బిడ్డర్లందరూ వేలం తేదీకి కొన్ని ముందే https://baanknet.com అనే వెబ్ పోర్టల్ URL లో బ్రౌజర్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా కోరడమైనది.
2. లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ క్రియేట్ చేయడం, డేటా అప్‌లోడ్ చేయడం, బిడ్ పత్రాలను సమర్పించడం, ట్రైనింగ్ / డెమోన్‌స్ట్రేషన్, ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్ నిబంధనలు & షరతులు మొదలైన వాటిలో సహాయం కావాల్సిన ఆసక్తి గల బిడ్డర్లు https://baanknet.com వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చును.
3. అమ్మకానికి సంబంధించిన పూర్తి నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://baanknet.com వెబ్‌సైట్ URL లో అందించిన లింక్‌ను చూడండి.
4. దయచేసి తదుపరి వివరాల కోసం ముందస్తు అపాయింట్‌మెంట్‌తో ఏదేని పని దినములలో తేది.08.12.2026న సాయంత్రం 5.00 గం.ల లోపు దిగువ అధికారులను సంప్రదించగలరు. శ్రీ జె. పరమేశ్వరరావు, మేనేజర్, మొబైల్ నెం.98660 89108.
గమనిక : వర్తించే అన్ని పన్నులు, విద్యుత్ బిల్లులు, స్టాంప్ డ్యూటీలు, రిజిస్ట్రేషన్ ఛార్జీలు, రుసుములు మొదలైనవన్నీ విజేతగా నిలిచిన బిడ్డరే భరించాలి.
తేది: 29-10-2026, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కాగజ్‌నగర్ మండలంలోని ఉమ్మడి నజ్రుల్‌నగర్ పంచాయతీ గ్రామాల్లోని బెంగాలీలకు పునరావాసం కింద ప్రభుత్వం సాగు భూములను సమకూర్చింది. నిబంధనల ప్రకారం. ఈ భూములను కొనుగోలు, విక్రయాలు చేయరాదు. కానీ ఈ గ్రామాల్లోనూ వారి భూములను తక్కువ ధరకు కొనుగోలు చేసి.. కొంత మంది రియల్ దందాను కొనసాగిస్తున్నారు. అయితే ఈ భూములకు పట్టా మార్పిడి కాదు. అది తెలిసి కూడా.. ఇంటి నిర్మాణాలకు ఏమీ కాదనే ధీమాలో పలువురు కొనుగోలు చేస్తున్నారు.

కాగజ్‌నగర్ మండలంలోని వల్లకొండ పంచాయతీ నామానగర్ సమీపంలో వ్యవసాయ భూమిని.. మూడేళ్ల కిందట కోటాల మండలానికి చెందిన ఓ నాయకుడు కొనుగోలు చేశారు. ఇటీవలే ప్లాట్లుగా విభజించి సిమెంట్ స్తంభాలతో హద్దులు ఏర్పాటు చేశారు. కొనుగోలు చేసిన ఒకరిద్దరు ఇంటి నిర్మాణాలకు ఇటుక కూడా తెచ్చుకున్నారు. కాగజ్‌నగర్-పెంచికల్‌పేట్ ప్రధాన రహదారి పక్కనే ఉండటంతో ఇక్కడ భారీ డిమాండ్ ఉంది. గుంట విస్తీర్ణానికి రూ.2 లక్షల ధర పలుకుతోంది. నిబంధనలు అతిక్రమించి ప్లాట్ల దందా కొనసాగిస్తున్నప్పటికీ..



రాజకీయ అండదండలతో చర్యలకు రెవెన్యూ అధికారులు సాహసించలేక పోతున్నారు.

పల్లెల్లో.. రియల్ దందా

సాగు భూముల్లో వెలుస్తున్న ప్లాట్లు

కాగజ్‌నగర్ గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణాల్లో పెరుగుతున్న జనాబా అవసరాలకు వసతుల కల్పన కష్టమవుతోంది. దీంతోపాటు పట్టణాల విస్తీర్ణం పెరుగుతుండటంతో.. వాటి సమీపంలోని గ్రామాల్లో భూములకు డిమాండ్ ఏర్పడింది. దీన్ని ఆసరాగా పలువురు ముందస్తుగా తక్కువ ధరకు స్థలాలు కొనుగోలు చేసి విక్రయిస్తున్నారు. అయితే కొంటున్న వాటిల్లో ఎక్కువగా సాగు భూములే ఉండటంతో.. ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా వాటిని ప్లాట్లుగా విభజించి దర్జాగా విక్రయాలు జరుపుతున్నారు. వాటిని కొనుగోలు చేసిన వారికి భవిష్యత్తులో అవస్థలు ఎదురవనున్నాయి.

నిబంధనలు గాలికి..

■ ఒకప్పుడు పట్టణాలకే పరిమితమైన స్థిరాస్తి దందా నేడు పల్లెలకూ పాకింది. ముఖ్యంగా పట్టణాలకు సమీపంలో ఉన్న గ్రామాల్లో ప్లాట్ల వ్యాపారం యథేచ్ఛగా కొనసాగుతోంది. పలువురి అవసరాలు అక్రమార్కులకు రూ.లక్షల్లో లాభాలను తెచ్చిపెడుతున్నాయి.

■ లేఅవుట్ లేకుండానే పల్లెల్లోని కొన్ని చోట్ల కొనసాగుతున్న దందాలో నిబంధనలు తుంగలో తొక్కుతున్నారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే అధికారులు స్పందించి ప్లాట్ల హద్దులను తొలగిస్తున్నారు.

■ వ్యవసాయ భూమిని వ్యాపార భూమిగా మార్చుకోవడానికి నాలా రుసుము చెల్లించాలి. గ్రామ పంచాయతీ నుంచి ఎన్ఓసీ పొందాల్సి ఉంటుంది.

■ కొంత మంది వ్యాపారులు.. గిరిజనుల భూములను వర్షీ కింద వారి భూములను కొనుగోలు చేసి ప్లాట్లుగా మార్చుతున్నట్లు సమాచారం.

■ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా లేని వాటిని కొనుగోలు చేసిన వారికి మున్ముందు తిప్పలు తప్పేలా లేవు.

■ ఈ విషయంపై తహసీల్దారు మధుకర్‌ను 'న్యూస్‌టుడే' సంప్రదించగా.. క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామన్నారు.

దేశ సమగ్రత, ఐక్యతకు కృషి

ఆసిఫాబాద్, న్యూస్‌టుడే : విభిన్న భాషలు, సంస్కృతులు కలిగిన భారతదేశ సమగ్రత, ఐక్యతకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని కలెక్టర్ హరిత అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి పురస్కరించుకొని నిర్వహించిన ఐక్యత దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. మొదట అధికారులు, ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. దేశ భద్రతను కాపాడేందుకు, అంతర్గత భద్రతను రక్షించేందుకు ప్రజలంతా కలిసి రావాలని సూచించారు. జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, డీఆర్‌వో దాసరి వేణు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్ హరిత, అదనపు కలెక్టర్ డేవిడ్, డీఆర్‌వో వేణు

పోలీసుల ఆధ్వర్యంలో 2కె రన్..

జిల్లా కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ 2కె రన్‌ను నిర్వహించారు. ఏఆర్ హెడ్‌క్వార్టర్ వద్ద డీఎస్పీ బి.అశోక్ జెండా ఊపి ప్రారంభించారు. ప్రధాన కూడళ్ల గుండా పోలీసులు పరుగు తీశారు. డీఎస్పీ మాట్లాడుతూ.. పటేల్ ఆశయాలు, ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ జాతీయ సమైక్యత, దేశాభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. పట్టణ సీఐ రవి, డీసీఆర్‌బీ సీఐ సంపత్, ఆర్ఐ వామనమూర్తి, ఆర్ఎస్సై లవన్‌కుమార్ పోలీసులు పాల్గొన్నారు.



పరుగు తీస్తున్న డీఎస్పీ అశోక్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది



సంజనను అభినందిస్తున్న ఛైర్మన్ శివ, తదితరులు

జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు జిల్లా విద్యార్థి

